ప్రజాశక్తి
మంగళవారం ఏప్రిల్ 30 2024 8 పేజీలు
శ్రీకాకుళం





ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చింది బిజెపినే

- ఎన్నికల్లో లబ్ధికి టిడిపి అసత్య ప్రచారం
- రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు

(మెయిన్‌లో)

బరిలో 86 మంది

- తేలిన అభ్యర్థుల లెక్క
- తొమ్మిది మంది నామినేషన్ల ఉపసంహరణ
- ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు 73 మంది
- లోక్‌సభ స్థానానికి 13 మంది పోటీ
- గుర్తులు కేటాయింపు



ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో తొలి ఘట్టం ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరో తేలిపోయింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఈనెల 26వ తేదీన పరిశీలన నాటికి మొత్తం 107 నామినేషన్లు ఆమోదం పొందాయి. వాటిలో అసెంబ్లీ స్థానాలకు 82, శ్రీకాకుళం ఎంపీ స్థానానికి 13 నామినేషన్లు ఒకే అయ్యాయి. సోమవారం తొమ్మిది మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. సోమవారంతో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అసెంబ్లీ స్థానాలకు 73 మంది బరిలో నిలిచారు. ఎంపీ స్థానానికి 16 నామినేషన్లు దాఖలయ్యాయి. మూడు (మిగతా...2లో)

రూ.29.5 లక్షల నగదు పట్టివేత

(వార్త... 2లో)



మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

పక్కాగా ఎన్నికల వ్యయం నమోదు

ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చును వారి రిజిస్టర్లతో సంబంధం లేకుండా ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు తమ రిజిస్టర్లలో పక్కాగా నమోదు చేస్తామని ఎన్నికల సాధారణ పరిశీలకులు (మిగతా...2లో)



రూ.29.5 లక్షల నగదు పట్టివేత

శ్రీకాకుళం అర్బన్ : శ్రీకాకుళం నగరంలోని సింహద్వారం కూడలి వద్ద అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆధ్వర్యాన డిఎస్ఎఫ్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు విశాఖ నుంచి వస్తున్న ఎసి బస్సులో సోమవారం తనిఖీలు చేపట్టగా రూ.29.50 లక్షల నగదు పట్టుబడింది. విశాఖపట్నంకు చెందిన కాంట్రాక్టర్ కదిలిండి వెంకటేశ్వరరాజు కూరగాయల బ్యాగులో కింద నగదు పెట్టి పైన పళ్లను ఉంచి తరలిస్తుండగా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మెళియాపుట్టిలో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాలకు సంబంధించి పనుల కోసం ఈనెల 24న విశాఖలోని ఇండియన్ బ్యాంకులో డబ్బులు డ్రా చేశానని ఆయన అధికారులతో చెప్పారు. ఆ డబ్బులను కూలీలకు చెల్లించేందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో బ్యాంకు నుంచి తీసుకున్న రశీదులు లేకపోవడం, పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో నగదును సీజ్ చేసినట్లు తహశీల్దార్ సిహెచ్.రాధాకృష్ణ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేశారు.

రేపు ముగ్గులు, వంట పోటీలు

శ్రీకాకుళం : స్వీప్ కార్యక్రమంలో భాగంగా మే ఒకటో తేదీన నగరంలోని పురపాలక ఉన్నత పాఠశాల మైదానంలో మహిళలకు ముగ్గులు, వంటల పోటీలు (మిల్లెట్స్ చిరుధాన్యాలు) నిర్వహించనున్నట్లు డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేరోజు మధ్యాహ్నం రెండు గంటలకు రిజిస్ట్రేషన్, మూడు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. జిల్లాలోని మహిళలు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. నిజాయితీగా ఓటు వేసే అంశంపై ముగ్గు వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వ్యక్తిగత, బృంద విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ గుర్తులు, జెండాల ప్రస్తావన ఉండకూడదని స్పష్టం చేశారు. సామగ్రి మహిళలే తెచ్చుకోవాలని సూచించారు. వండిన వంటలు ప్రదర్శించాలని పేర్కొన్నారు.

పక్కాగా ఎన్నికల వ్యయం నమోదు

శేఖర్ విద్యార్థి స్పష్టం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత శ్రీకాకుళం లోక్‌సభ, శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఏజెంట్లతో కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్‌తో కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.పది వేలకు మించి ఉండే లావాదేవీలను చెక్కు రూపంలో గానీ డిజిటల్ రూపంలో గానీ చేయాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. నామినేషన్ వేసినప్పట్నుంచీ ఖర్చును లెక్కిస్తామని, తమ వద్ద ఉన్న వేరే రిజిస్టర్లల్లో ఖర్చును సరిపోల్చి చూస్తామని చెప్పారు. తేడా ఉంటే నోటీసులు జారీ చేస్తామని, ఎలాంటి సందేహాలు ఉన్నా ఆయా రిటర్నింగ్ అధికారులు కలిసి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఎన్నికల సంఘం ఆమోదించిన ధరల ప్రకారం ఖర్చును లెక్కిస్తామని వివరించారు. స్వేచ్ఛాయుత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య, ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బరిలో 86 మంది

నామినేషన్లను తిరస్కరించగా, 13 మంది పోటీలో నిలిచారు. ఎవరూ నామినేషన్లను ఉపసంహరించుకోలేదు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానానికి మొత్తం 86 మంది బరిలో నిలిచారు. ఆమదాలవలస నియోజకవర్గంలో అత్యధికంగా 13 మంది పోటీలో ఉన్నారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో...

పిరియా విజయ (వైసిపి), బెందాళం అశోక్ (టిడిపి), వి.బి సాయి (బిఎస్‌పి), ఎం.చక్రవర్తి రెడ్డి (కాంగ్రెస్), బి.ముఖలింగం (భారతీయ చైతన్య వేదిక పార్టీ), ఎల్.విశ్వనాథం (జై భీమ్‌రావు భారత్ పార్టీ), ఎం.లక్ష్మి (ఇండిపెండెంట్), ఎస్.చక్రవర్తి (ఇండిపెండెంట్), జె.సూర్యవరప్రసాదరావు (ఇండిపెండెంట్)గా బరిలో ఉన్నారు.

పలాస నియోజకవర్గంలో...

సీదిరి అప్పలరాజు (వైసిపి), గౌతు శిరీష (టిడిపి), మజ్జి త్రినాథ్‌బాబు (కాంగ్రెస్), ఎన్.శ్రీనివాసరావు (బిఎస్‌పి), జి.ఎం.ఎస్ అనిల్‌రాజు (జై భారత్ నేషనల్

మొదటి పేజీ తరువాయి

పార్టీ), ఎం.అప్పలరాజు (భారత చైతన్య యువజన పార్టీ), పి.కామేశ్వరరావు (సిపిఐ ఎంఎల్ లిబరేషన్), కె.వెంకటరమణమూర్తి (ఇండిపెండెంట్), టి.జయరాం (ఇండిపెండెంట్), డి.వీరాస్వామి (ఇండిపెండెంట్) పోటీలో ఉన్నారు.

టెక్కలి నియోజకవర్గంలో...

దువ్వాడ శ్రీనివాస్ (వైసిపి), కింజరాపు

అసెంబ్లీ నియోజకవర్గాల వారీ అభ్యర్థుల వివరాలు

నియోజకవర్గం	ఆమోదం పొందిన నామినేషన్లు	ఉపసంహరణ	బరిలో ఉన్న వారు
ఇచ్ఛాపురం	9	0	9
పలాస	10	0	10
టెక్కలి	8	1	7
పాతపట్నం	10	0	10
శ్రీకాకుళం	9	2	7
ఆమదాలవలస	16	3	13
నరసన్నపేట	8	1	7
ఎచ్చెర్ల	12	2	10

లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థుల వివరాలు

నియోజకవర్గం	ఆమోదం పొందిన నామినేషన్లు	ఉపసంహరణ	బరిలో ఉన్న వారు
శ్రీకాకుళం	13	0	13

అచ్చెన్నాయుడు (టిడిపి), కిల్లి కృపారాణి (కాంగెస్), చింతాడ శ్రీనివాసరావు (బిఎస్‌పి), బైపల్లి పరమేశ్వరరావు (జై భారత్ నేషనల్ పార్టీ), అట్టాడ రాజేష్ (ఇండిపెండెంట్), గెడ్డవలస రాము (ఇండిపెండెంట్) బరిలో ఉన్నారు.

నరసన్నపేట నియోజకవర్గంలో...

ధర్మాన కృష్ణదాస్ (వైసిపి), బగ్గు రమణమూర్తి (టిడిపి), మంత్రి నరసింహమూర్తి (కాంగ్రెస్), కె.కామేశ్వరి (నవయుగ కాంగ్రెస్ పార్టీ), సిహెచ్.రవి (జై భారత్ నేషనల్ పార్టీ), బి.వెంకట సత్యేంద్రనాథ్ (ఇండిపెండెంట్), ఎం.జగదీష్ (ఇండిపెండెంట్) పోటీలో నిలిచారు.

శ్రీకాకుళం నియోజకవర్గంలో...

ధర్మాన ప్రసాదరావు (వైసిపి), గొండు శంకర్ (టిడిపి), అంబటి కృష్ణారావు (కాంగ్రెస్), జి.సూర్యనారాయణ (బిఎస్‌పి), కె.లక్ష్మణ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), పి.ప్రసాద్ (భారతీయ చైతన్య యువజన పార్టీ), ఆర్.నాగశివ (జై భారత్ నేషనల్ పార్టీ) బరిలో నిలిచారు.

ఆమదాలవలస నియోజకవర్గంలో...

తమ్మినేని సీతారాం (వైసిపి), కూన రవికుమార్ (టిడిపి), సనపల అన్నాజీరావు (కాంగ్రెస్), ఎల్.సోమేశ్వరావు (బిఎస్‌పి), జి.రేవతి (జాతీయ చేతివృత్తుల వేదిక పార్టీ), బి.గౌరీశంకర్ (జై భారత్ నేషనల్ పార్టీ) ఎస్.శ్రీనివాసరావు (భారత చైతన్య యువజన పార్టీ), సువ్వారి గాంధీ (ఇండిపెండెంట్), జి.జగదీశ్వరరావు (ఇండిపెండెంట్), ముద్దాడ రామ్‌బుజ్జి (ఇండిపెండెంట్), ఎల్.వి రాజశేఖర్ (ఇండిపెండెంట్), ఎస్.సురేష్ కుమార్ (ఇండిపెండెంట్) పోటీలో నిలిచారు.

పాతపట్నం నియోజకవర్గంలో...

రెడ్డి శాంతి (వైసిపి), మామిడి గోవిందరావు (టిడిపి), కె.వెంకటరావు (కాంగ్రెస్), బి.కృష్ణారావు (బిఎస్‌పి), జి.తిరుపతిరావు (జై భారత్ నేషనల్ పార్టీ), జె.సంజీవరావు (గొండ్వానా దండకారణ్య పార్టీ), ఎ.శంకరరావు (ఇండిపెండెంట్), కె.గోవిందరావు (ఇండిపెండెంట్), బి.కృష్ణ (ఇండిపెండెంట్), ఆర్.మోహనరావు (ఇండిపెండెంట్) పోటీలో నిలిచారు.

ఎచ్చెర్ల నియోజకవర్గంలో...

గొర్లె కిరణ్‌కుమార్ (వైసిపి), ఎన్.ఈశ్వరరావు (బిజెపి), కరిమజ్జి మల్లేశ్వరరావు (కాంగ్రెస్), జి.రమణారావు (బిఎస్‌పి), కె.నీలాచలం (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), బి.కొర్లయ్య (జై భారత్ నేషనల్ పార్టీ), ఎన్.ఈశ్వరరావు (ఇండిపెండెంట్), జి.కిరణ్‌కుమార్ (ఇండిపెండెంట్), గొర్లె రాంబాబు (ఇండిపెండెంట్), ఎస్.రమ్య (ఇండిపెండెంట్) బరిలో ఉన్నారు.

శ్రీకాకుళం ఎంపీ స్థానానికి పోటీ పడుతుంది వీరే...

కింజరాపు రామ్మోహన్ నాయుడు (టిడిపి), పేరాడ తిలక్ (వైసిపి), పేడాడ పరమేశ్వరరావు (కాంగ్రెస్), నాయుడుగారి రాజశేఖర్ (బిఎస్‌పి), ఇప్పిలి సీతరాజు (జై భారత్ నేషనల్ పార్టీ), కాయ దుర్గారావు (నవరంగ్ కాంగ్రెస్), బొమ్మాలి తిరుపతిరావు (పిరమిడ్ పార్టీ ఇండియా), బోరుభద్ర చంద్రకళ (భారత చైతన్య యువజన పార్టీ), చెల్లూరి డేనియల్ (స్వతంత్ర), బేత వివేకానంద మహరాజ్ (స్వతంత్ర), ఎద్దు లక్ష్మీనారాయణ (స్వతంత్ర), వాబ యోగీశ్వరావు (స్వతంత్ర), సనపల శ్రావణ్‌కుమార్ (స్వతంత్ర) బరిలో ఉన్నారు.

బూటకపు మాటలు నమ్మొద్దు

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

చంద్రబాబు నాయుడు చెప్పే బూటకపు మాటలు నమ్మొద్దని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని పెద్ద గనగళ్లవానిపేట,పెద్ద బందరువానిపేట, మోపసుబందరు, కనుగులవానిపేటలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని హామీనిచ్చిన చంద్రబాబు చేశారా అని ప్రశ్నించారు. జిల్లాలో బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ నిర్మానం కొనసాగుతోందన్నారు. 14 ఏళ్లు సిఎంగా ఉన్న చంద్రబాబు, కనీసం బోటు పెట్టుకునేందుకు బల్లకట్టు అయినా ఏర్పాటు చేశాడా అని ప్రశ్నించారు.

రూ.నాలుగు వేల కోట్లతో మూలపేట పోర్టు నిర్మాణం జరుగుతోందని, మరో మూడు నాలుగు నెలలలో మొదటి షిప్పు ప్రపంచం నుంచి వచ్చి అక్కడ ఆగబోతోందని తెలిపారు. మరికొంత కాలం తర్వాత మూలపేటలోనే ఇక్కడి మత్స్యకార యువకులు ఉపాధి పొందవచ్చున్నారు. పాకిస్థాన్‌లో చిక్కుకున్న మత్స్యకారులను విదేశాంగ శాఖతో మాట్లాడి జగన్ విడిపించారని గుర్తు చేశారు. వారిని ఇక్కడకు తీసుకొచ్చి మరో జన్మ ఇచ్చారని కొనియాడారు. కరోనా సమయంలో గుజరాత్‌లోని వీరావలిలో ఉన్న మత్స్యకారుల కోసం ఇక్కడ్నుంచి బస్సులు పంపించి వారిని స్వస్థలాలకు చేర్చి డబ్బులు ఇచ్చి ఆదుకున్నారని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లి చనిపోతే రూ.పది లక్షలు, వేట లేని సమయంలో మత్స్యకార భరోసా పేరిట రూ.పది వేలు అందజేసి ఆదుకుంటున్నారని తెలిపారు. చేతిలో ఉన్న కూడుని దూరం చేసుకోవద్దని కోరారు.

ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాకు నియమితులైన వ్యయ పరిశీలకులు నవీన్ కుమార్ సోనీ కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను సోమవారం పరిశీలించారు. జిల్లా ఎన్నికల కంట్రోల్‌రూమ్ ఇన్‌ఛార్జి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు అన్ని విభాగాలను పరిచయం చేశారు. ఎంసిఎంసి ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, ఎక్స్‌పండేచర్ మానిటరింగ్ సెల్, సీజర్స్, సువిధ, గ్రీవెన్స్ రిడ్రెసల్ సెల్ తదితర విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధుల గురించి పరిశీలకులకు వివరించారు. కంట్రోల్‌రూమ్‌తో పాటు జిల్లా సీజర్స్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా కూడా పట్టుబడిన నగదు, ఆభరణాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించి విచారణ, నిజ నిర్ధారణ అనంతరం అప్పగించనున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై పరిశీలకులు ఆరా తీశారు. మీడియాలో ఎన్నికల ఏర్పాట్లపై, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును ఆరా తీశారు. ఆయా విభాగాలు నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు. కంట్రోల్‌రూమ్‌లో సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ, ఎఫ్ఎస్‌టి బృందాలకు అమర్చిన జిపిఎస్ విధానాన్ని ఆసక్తిగా చూసి, ప్రశ్నలు అడిగారు. స్టాటిక్, ఫ్లయింగ్ సర్వేలెన్స్ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబంధించి ఆయా వాహనాలకు అమర్చిన జిపిఎస్ విధానం ద్వారా ఆయా వాహనాలు ఎక్కడ ఉన్నది, ఆయా నిఘా బృందాల కదలికలను పర్యవేక్షించే తీరును తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల సంఘానికి రోజువారీ నివేదికలు పంపే విధానాన్ని పరిశీలించారు.

ఎన్నికల విధులకు ఎన్‌సిసి కేడెట్స్

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఎన్నికల విధులకు వినియోగించుకునేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు. వచ్చే నెల 13వ తేదీన పోలింగ్ జరిగే ఒక్కరోజు సామాజిక సేవ, స్వచ్ఛంద ప్రాతిపదికన వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్‌పి జి.ఆర్ రాధికతో కలిసి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,358 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఒక్కో కేంద్రానికి ఒక్కొక్కరు చొప్పున 18 ఏళ్లు నిండిన ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కేడెట్లను వినియోగిస్తామని తెలిపారు. ఇందుకు గానూ వారి తల్లిదండ్రుల నుంచి సమ్మతి పత్రాలు తీసుకోవాలని చెప్పారు. వీరికి శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి పనులు అప్పగించబోమని, ఓటరు సహాయం కోసం మాత్రమే వీరి సేవలను వినియోగిస్తామని స్పష్టం చేస్తారు.

ఎస్‌పి రాధిక మాట్లాడుతూ ఎన్‌సిసి కేడెట్లు 852 మంది అందుబాటులో ఉన్నారని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 1774 ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే వీరికి భోజన, వసతి, రవాణా సదుపాయం కల్పిస్తామన్నారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఎ.త్రినాథరావు, ఎన్‌సిసి ఎఎన్ఒ వై.పోలినాయుడు, 14వ ఎన్‌సిసి బెటాలియన్ తరుపున షేక్ కమాల్, జితేంద్ర కుమార్, పోలీసుల తరుపున జి.నిర్మల, సిహెచ్.సూరినాయుడు, సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

వైసిపితోనే సంక్షేమం

ప్రజాశక్తి- పొందూరు

ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి ప్రభుత్వాన్నే మరలా గెలిపించాలని స్పీకర్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం, ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్‌లు అన్నారు. మండలం కనిమెట్ట, రాందాసుపుర అగ్రహారం, కింతలి, మొదలవలస గ్రామాల్లో సోమవారం వైసిపి రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలను నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు. మరలా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగడి లక్ష్మి, నాగరాజు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఆమదాలవలస: రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించి ప్రజా సంక్షేమానికి శ్రీకారం చుట్టిన జగన్మోహన్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రజలను కోరారు. సోమవారం పురపాలక సంఘంలోని ఒకటవ వార్డు తిమ్మాపురం, జగ్గు శాస్త్రులపేటలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి హయాంలో గ్రామాల రూపురేఖలను మార్చి అభివృద్ధికి చిరునామాగా నిలిపామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, చిరంజీవి, పొడుగు శ్రీను, ముత్తా విజయ్, బిట్టు, సంపదరావు రామారావు పాల్గొన్నారు.



పొందూరు : కనిమెట్టలో రోడ్డుషో నిర్వహిస్తున్న తిలక్, తమ్మినేని

కూటమి విజయానికి తోడ్పాటు అందిస్తాం



సంఘీభావం తెలుపుతున్న మాదిగ సంఘాల నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతు తోడ్పాటు అందిస్తున్నామని మాదిగ సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆర్.జె.ప్రకాష్ మాదిగ, కొదమల బెంజిమిన్ మాదిగ, పాన్నుగంటి రమేష్ పేర్కొన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాదిగ కుల సంఘాల ఐక్య కూటమి పేరున 35 కుల సంఘాలు బేషరతుగా టిడిపి పార్టీ మిత్ర పక్షాలైన బిజెపి, జనసేన కూటమి విజయానికి సహకరిస్తామని, కూటమి ప్రభుత్వంతోనే మాదిగులకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దళితులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. హత్యలు, దళిత మహిళలపై అత్యాచార ఘటనలు జరిగినా ఏనాడు సిఎం బాధిత కుటుంబాలను ఓదార్చిన దాఖలాలు లేవన్నారు. దళిత డ్రైవర్‌ను ఎమ్మెల్సీ హత్య చేసి మృతదేహాన్ని పార్శిల్ చేసి ఇంటికి పంపిస్తే ఆయనను పక్కన కూర్చోబెట్టుకుని ఓట్లు అడుగుతున్నారన్నారు. మరోవైపు ఎన్నికల సమయంలో ప్రజల ముందు నటించిన ఆయన జీవిత కాలం మంచి నటుడిగా పేరు తెచ్చుకోగలరన్నారు. రాజ్యాంగ బద్ధంగా చట్టసభల్లో సబ్‌ప్లాన్‌తో అభివృద్ధి నిధులిచ్చి అభివృద్ధి చేయాల్సి ఉన్నా ఆ నిధులను దారి మళ్లించారన్నారు. సబ్ ప్లాన్ నిధులు రూ.25 వేల కోట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధికి ఖర్చు చేయకుండా దారి మళ్లించి షెడ్యూల్ కులాల ఎదుగుదలను అడ్డుకున్నారన్నారు. మాదిగ ఉప కులాల అభివృద్ధి అన్ని రంగాల్లో ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. ఈసారి ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు.

ఉపాధి హామీ పనిదినాలు పెంచుతాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

టిడిపి ప్రభుత్వం వచ్చాక ఉపాధిహామీ పనులను ముమ్మరంగా చేపట్టి పనిదినాలను పెంచి వేతనదారులకు అదనపు ఆదాయం సమాకూరే చర్యలు తీసుకోనున్నట్లు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు స్వాతి తెలిపారు. గార మండలంలో గంగు ప్రభాకర్, కింతలి రమణ, ముద్దాడ కృష్ణ, పొదిలాపు సుందరరావు, యాళ్ల శ్రీరాములు, చల్ల రాజారావు ఆధ్వర్యంలో సతివాడ, సురాల పాపారావు, ఎచెర్ల రాజు ఆధ్వర్యంలో నిజామాబాద్ చెరువు, సవిరిగాం పంచాయితీలో చెన్నా రమణ, అరంగి బాబురావు, పోలాకి రాజులు, ఎన్ని సూరిబాబు, పెద్దిన మోహన్ ఆధ్వర్యంలోనూ సోమవారం పర్యటించి చెరువు పనులను పరిశీలించారు. విరామ సమయంలో కూలీలతో మాట్లాడుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టిడిపి హయాంలో పెద్దఎత్తున ఉపాధి పనులు చేపట్టి అదనపు ఆదాయం సమాకూర్చి కూలీలకు అండగా ఉన్న విషయాన్ని గుర్తు చేసారు. అదే విధంగా వేసవి దృష్ట్యా కూలీల సంక్షేమం కోసం అదనంగా 30 నుంచి 40 శాతం వేతనం అందజేశామని, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశామని, చంటి బిడ్డలతో పనులకు వచ్చే వారికి పాలు కూడా పంపిణీ చేశామని చెప్పారు. గత అయిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా పక్కదారి పట్టించి కూలీల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని ఆరోపించారు. తిరిగి చంద్రబాబు వస్తే కూలీలకు మంచి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభర్థి గొండు శంకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న స్వాతి

'ఎంజిఆర్' విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- పాతపట్నం

మండలంలోని పెద్దలోగిడిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి, సమగ్ర పాలన అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



ప్రచారం చేస్తున్న గోవిందరావు

జోరుగా వలసలు

కొత్తూరు : మండలంలోని పొన్నుటూరు సర్పంచ్ ఎద్దు చామంతి, వైస్ సర్పంచ్ ఎద్దు సంతోష్‌కుమార్, కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు పాటు మరో 200 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి చేరాయి. అలాగే నేరడిలో టిడిపి నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యాన వైసిపి నుంచి గెడల భాస్కరరావు, బోర చంద్రయ్య, ఎం.రామరాజు, కమ్మినాయుడు, పి.ఢిల్లీశ్వరరావు, బుద్ధ ఆదినారాయణ, అప్పన్నలు టిడిపిలో చేరారు. వీరికి గోవిందరావు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.టిడిపి నాయకులు వై.దాసునాయుడు, తాతబాబు, కన్నయ్యస్వామి, గెడ్డవాలస కమలాకర్, ఆరుబోలు దాశరథి, వెంకటరావు, కె.రామకృష్ణ, కె.తిరుపతిరావు పాల్గొన్నారు.



పట్టుబడిన మద్యం సీసాలతో త్రినాథరావు

40 మద్యం సీసాలు పట్టివేత

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ పరిధిలో అడిషనల్ ఎస్‌పి డి.గంగాధరం ఆదేశాలు మేరకు జి.సిగడాం మండలం సర్వేశ్వరపురం కూడలిలో చేపట్టిన తనిఖీల్లో మద్యం సీసాలతో కె.త్రినాధరావు అనే వ్యక్తిని పట్టుకున్నట్లు సోమవారం ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. పట్టుబడిన వ్యక్తి వద్ద 40 మద్యం సీసాలను స్వాదీనం చేసుకుని అరెస్టు చేసి సిఆర్‌పి 41 నోటీస్‌లు ఇచ్చి విడిచిపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఇబి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎంపిపి ప్రమీల, టిడిపి నాయకులు

ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనం

పొందూరు: ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టిడిపి అభ్యర్ది కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపిపి కూన ప్రమీల అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా టిడిపి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, ఎంపిటిసిలు బాడాన హారిక, అనకాపల్లి వాణి, పట్టణ అధ్యక్షుడు అనకాపల్లి శ్రీరంగ, టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, ఉపాధ్యక్షుడు బాడాన శేషగిరి, మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి, నాయకులు దుంపల సన్యాసిరావు, రవి, మురళీ, భాస్కరరావు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బొడ్డపాడుకు చెందిన మద్దిల జోగారావు (35) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. కొద్ది రోజులుగా డయాలసిస్ చేయించు కుంటూ చికిత్స తీసుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. న్నారు. జోగారావ్ ఆదాయంపై ఆధారప జీవిస్తున్న పరిస్థితుల్లో ఆయన మృతి చెందడంతో కుటుంబంలో విషాధం నింపింది. ప్రభుత్వం వరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



జోగారావు (ఫైల్)



గాయపడిన అమ్మన్నరాజు

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి-మెళియాపుట్టి రోడ్డులో సోమవారం విద్యుదాఘాతానికి గురై పోలాకి మండలం కాకినాడపేట చెందిన హనుమంతు అమ్మన్నరాజు గాయపడ్డాడు. ఫైబర్ నెట్ పనుల నిమిత్తం విద్యుత్ స్తంభం ఎక్కాడు. ఈ సమయంలో విద్యుత్ తీగలు తగలడంతో షాక్‌కు గురై కిందకు పడిపోయాడు. వెంటనే స్థానికులు ప్రయివేటు వాహనంలో టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని ఉమిలవాడ పంచాయతీ పెద్దకొరవిపేటకు చెందిన అడ్ల పాపారావు 20 రోజుల క్రితం అదృశ్యమయ్యారని ఎస్ఐ సిద్ధార్థ్ కుమార్ సోమవారం తెలిపారు. కోల్ ఇండియా కంపెనీలో పనిచేస్తున్న పాపారావు ఈ నెల 7న అస్సాం రాష్ట్రం టీన్ సుకీయ జిల్లాలో వివేక్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాడని, ఈ నెల 8న శ్రీకాకుళం రోడ్డులో దిగాల్సి ఉందని అన్నారు. కానీ 8 రాత్రే ఖరగ్ పూర్ రైల్వే స్టేషన్‌లో అదృశ్యమయ్యారని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. గత 20 రోజులుగా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసుకు ఫిర్యాదు చేశారని అన్నారు. ఆచూకీ తెగిసిన వారికి తగిన పారితోషికం అందజేస్తామని కుటుంబ సభ్యులు ప్రకటించారని చెప్పారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



పాపారావు

పిడుగుపాటుతో ఐదుగురికి అస్వస్థత

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం


మండలంలోని జగన్నాథపురం సమీపంలో ఉన్న ఒడిశాకు చెందిన నౌగాంలో ఇటుక బట్టి గుడెసలపై సోమవారం పిడుగు పడింది. అక్కడ పనిచేస్తున్న ఐదుగురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్థానికులు ఇచ్ఛాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇందులో కమల కిరణ్, సుమిత్ లెహర్, ఇస్మిత్ లెహర్, సాలినిబగ్రెయ్యి, పదేళ్ల సంధ్య బగ్రేయ్ ఉన్నారు. ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పారు. అదేవిధంగా పట్టణంలో గాంధీ పార్కు ఆవరణలోని కొబ్బరి చెట్టుపైనా పిడుగు పడింది. ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.



చికిత్స పొందుతున్న బాధితులు

సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్, శాసనసభ స్థానాలకు నామినేషన్ ఉపసంహరణ గడువు ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, స్వతంత్రులు బరిలో నిలిచారు. ఇండియా ఫోరం అభ్యర్థులు, వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుండటంతో ప్రతి ఓటూ కీలకంగా మారింది. బరిలో నిలిచిన అభ్యర్థులపై స్పష్టత రావడంతో వారి బలాబలాలను అంచనా వేసి, ప్రత్యర్థి పార్టీలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. దీంతో ప్రచారం ఊపందుకోనుంది.

– ప్రజాశక్తి, శ్రీకాకుళం



ఎవరిదో విజయభేరి

శ్రీకాకుళం శాసనసభ


ధర్మాన ప్రసాదరావు (వైసిపి)


గొండు శంకర్ (టిడిపి)


అంబటి కృష్ణారావు (కాంగ్రెస్)

ఎచ్చెర్ల


గొర్లె కిరణ్‌కుమార్ (వైసిపి)


కరిమజ్జి మల్లేశ్వరరావు (కాంగ్రెస్)


నడుకుదిటి ఈశ్వరరావు (బిజెపి)

పాతపట్నం


రెడ్డి శాంతి (వైసిపి)


మామిడి గోవిందరావు (టిడిపి)


కొప్పురౌతు వెంకటరావు (కాంగ్రెస్)

నరసన్నపేట


ధర్మాన కృష్ణదాస్ (వైసిపి)


బగ్గు రమణమూర్తి (టిడిపి)


నరసింహమూర్తి (కాంగ్రెస్)

ఇచ్ఛాపురం


బెందాళం అశోక్ (టిడిపి)


పిరియా విజయ (వైసిపి)


మాసుపత్రి చక్రవర్తిరెడ్డి (కాంగ్రెస్)

పలాస


సీదిరి అప్పలరాజు (వైసిపి)


గౌతు శిరీష (టిడిపి)


మజ్జి త్రినాథ్‌బాబు (కాంగ్రెస్)

టెక్కలి


కె.అచ్చెన్నాయుడు (టిడిపి)


దువ్వాడ శ్రీనివాస్ (వైసిపి)


కిల్లి కృపారాణి (కాంగ్రెస్)

ఆమదాలవలస


తమ్మినేని సీతారాం(వైసిపి)


కూన రవికుమార్(టిడిపి)


సనపల అన్నాజీరావు (కాంగ్రెస్)


సువ్వారి గాంధీ (స్వతంత్ర)

శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థులు


రామ్మోహన్‌నాయుడు (టిడిపి)


పేరాడ తిలక్ (వైసిపి)


పేడాడ పరమేశ్వరరావు (కాంగ్రెస్)





ఎంపీ అభ్యర్థుల గుర్తులు ఇవే...

ప్రజాశక్తి – శ్రీకాకుళం

నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత శ్రీకాకుళం లోక్‌సభ స్థానానికి బరిలో నిలిచిన 13 మంది అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించారు. మొత్తం 13 మందిలో నలుగురు గుర్తింపు పొందిన పార్టీల నుంచి, మరో నలుగురు రిజిస్టర్ అయి గుర్తింపు పొందని పార్టీల నుంచి, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల వివరాలు తెలుగు అక్షర క్రమం ప్రకారం ఇలా ఉన్నాయి.

పేరు	పార్టీ	గుర్తు
కింజరాపు రామ్మోహన్ నాయుడు	టిడిపి	సైకిల్
నాయుడుగారి రాజశేఖర్	బిఎస్‌పి	ఏనుగు
పేడాడ పరమేశ్వరరావు	కాంగ్రెస్	చేయి
పేరాడ తిలక్	వైసిపి	సీలింగ్ ఫ్యాన్
ఇప్పిలి సీతరాజు	జై భారత్	బ్యాటరీ టార్చ్
కాయ దుర్గారావు	నవరంగ్ కాంగ్రెస్	బకెట్
బొమ్మాలి తిరుపతిరావు	పిరమిడ్ పార్టీ	ఫ్లూట్
బోరుభద్ర చంద్రకళ	బిసివై	గన్న కిసాన్ (రైతు)
చెల్లూరి డేనియల్	స్వతంత్ర	కత్తెర
బేత వివేకానంద మహరాజ్	స్వతంత్ర	అగ్గిపెట్టె
ఎద్దు లక్ష్మీనారాయణ	స్వతంత్ర	కుట్టు మిషన్
వాబ యోగేశ్వరావు	స్వతంత్ర	రోడ్డు రోలర్
సనపల శ్రావణ్ కుమార్	స్వతంత్ర	గాజులు

జగన్‌తోనే ఇంటింటికీ సంక్షేమం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాశక్తి– మెళియాపుట్టి

ప్రతి పేదవాడి ఇంటికీ సంక్షేమ పథకం సిఎం జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని రట్టిని, వసుంధర, నడసంద్ర, కోసమాల పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పాలన మనమే చేసుకునేలా మనకు ఒక అవకాశం కల్పించిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఇంత గొప్ప ప్రభుత్వం మళ్లీ రావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి తనను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయకుమార్, వైసిపి కన్వీనర్ పల్లి యోగి, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, గణేష్ ప్రధాన్, పెద్దింటి చంద్రరావు, సిద్దిపాలెం గౌరేష్, సవర వెంకటేష్, భాస్కరరావు, కరణం శశిభూషణరావు, సలాన చిట్టి, కొల్లన ఆనందరావు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి– వజ్రపుకొత్తూరు

పేదల కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. మండలంలోని కొండవూరు పంచాయతీల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ కొల్లి రమేష్ అధ్యక్షతన వంద మంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి శిరీష టిడిపి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి కంటే టిడిపి ప్రకటించిన మేనిఫేస్టో వంద రెట్లు మెరుగైందని అన్నారు. యాదవుల సంక్షేమానికి కృషి కృషి చేస్తుందన్నారు.


టిడిపి కండువా వేస్తున్న గౌతు శిరీష

సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ రామ్మోహన్ నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ దుర్గారావు, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి కోణారి కిరణ్ కుమార్, లండ ధనరాజు, ఎంపిటిసి చిట్టిబాబు, శశిభూషణ్, అరసవల్లి ఉమామహేశ్వరరావు, నెయ్యాల సూర్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు సురాడ మోహనరావు, మాజీ ఎంపిపిలు గోరకల వసంతరావు, మద్దిల చిన్నయ్య పాల్గొన్నారు.

ఎంపీలు ఎవరైనా టెక్కలి వారే

టెక్కలి : లోక్‌సభ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పరిశీలిస్తే జిల్లా పార్లమెంట్ సభ్యులుగా అధికారం చేపట్టిన వారందరిలో ఒక్కరు మినహా మిగిలిన వారంతా టెక్కలి నియోజకవర్గ వాసులే. ఇప్పటివరకు 18 మంది పార్లమెంట్ సభ్యులు అధికారంలో ఉండగా, వీరిలో ఒక్క కీర్తిశేషులు బొడ్డేపల్లి రాజగోపాలరావు ఒక్కరే ఆరుసార్లు ఎంపీలయ్యారు. మిగిలిన 12 మంది టెక్కలి నియోజకవర్గ వాసులే. తర్వాత ఎంపీలుగా ఉన్న హనుమంతు అప్పయ్యదొర, కణితి విశ్వనాథం, పలాస మండలానికి చెందిన వారైనా అప్పట్లో ఆ మండలం టెక్కలి నియోజకవర్గంలో ఉండేది. తర్వాత కింజరాపు ఎర్రన్నాయుడు నాలుగుసార్లు ఎంపీగా ఉన్నప్పటికీ టెక్కలి నియోజకవర్గం పరిధి కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామస్తులు.


రామ్మోహన్ నాయుడు


తిలక్


పరమేశ్వరరావు

డాక్టర్ కిల్లి కృపారాణి టెక్కలి వాసులు. తర్వాత ఉన్న కింజరాపు రామ్మోహన్‌నాయుడు కూడా టెక్కలి నియోజకవర్గ పరిధిలోని నిమ్మాడ. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మూడు పార్టీ ప్రధాన అభ్యర్థులూ టెక్కలి వారే కావడం విశేషం. టిడిపి నుంచి బరిలో ఉన్న రామ్మోహన్ నాయుడు, వైసిపి నుంచి బరిలో ఉన్న పేరాడ తిలక్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు. వీరిలో ఎవ్వరు విజయం సాధించినా వారు టెక్కలి నియోజకవర్గానికి చెందిన వారే కావడం గమనార్హం.

ఇచ్ఛాపురం కేడర్‌లో జోష్

ప్రజాశక్తి– ఇచ్ఛాపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఘట్టం విజయవంతం పూర్తయింది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపి, ఇండియా ఫోరం అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు వేశారు. ముందుగా భారీ ర్యాలీలు నిర్వహించడంతో కేడర్లలో జోష్ పెరిగింది. మొన్నటి వరకు సాదాసీదాగా ఉండే పార్టీ నాయకులు తమ తమ ర్యాలీలు విజయవంతం కావడంతో ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. మూడు పార్టీలూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ... ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గం మొత్తం చుట్టుముడుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రచ్చబండ చర్చలు వేడెక్కుతున్నాయి. కంచుకోట ఉన్న టిడిపిని ఈ సారి ఎన్నికల్లో ఓడించేందుకు వైసిపి నాయకులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. వీరికి తోడుగా రాజీనామా చేసిన వాలంటీర్లతో చాపకింద నీరులా ఓటర్లను కలిసి వైసిపిని గెలిపించాలని ప్రచారాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధించకపోతే భవిష్యత్ కష్టమేనని నాయకులు భావిస్తున్నారు. అందుకే వైసిపి అభ్యర్థి పిరియా విజయ, తన భర్త సాయిరాజ్‌లు నాయకులతో కలిసి సమిష్టిగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కానీ, పార్టీలో ఆది నుంచీ వెన్నుపోట్లకు పెట్టింది పేరు. పక్కనే ఉంటూ పోలింగ్ సమయానికి దొరికింత వరకు కొంత మంది నేతలు తమ అనుచర వర్గంతో వెన్నుపోటు పొడవడానికి సిద్ధంగా ఉంటారని ఆ పార్టీలో సీనియర్ నేతలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. గతంలో అనేక ఎన్నికలు ఫలితాలు వచ్చిన తర్వాత పార్టీ అధిష్ఠానం వద్ద ఇదే పంచాయితీలు పెట్టారు. ఈ సారి అలా జరగకుండా ఉండాలని పార్టీలో పెద్ద పెద్ద నేతలకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టింది. ఇంకా, ఏదో తెలియని గుబులు భయం కనిపిస్తుంది. అనుకున్న ప్యాకేజీలు అందకపోయినా, పిలుపులు సక్రమంగా లేకపోయినా, ప్రాధాన్యత ఇవ్వకపోయినా అలకపాన్పుతో దూరంగా ఉంటున్న సమచారం. భార్య కోసం భర్త, తల్లి కోసం కూతురు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక టిడిపి కూడా జోష్ పెంచింది. టిడిపికి ప్రభుత్వ వ్యతిరేక ఓట తో పాటు జనసైనికుల సంపూర్ణ సహకారం మంచి ఉత్సాహాన్ని నింపింది. బిజెపి కేడర్ కూడా ప్రచారాల్లో చురుకుగా పాల్గొంటూ ఉమ్మడి అభ్యర్థి బెందాళం అశోక్ విజయానికి తమ వంతు కృషి చేస్తున్నారు. అశోక్ కూడా అన్ని తరగతులను కలుస్తూ... మద్దతు కోరుతున్నారు. మూడోసారి విజయనానికి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇక ఇండియా కూటమి అభ్యర్థి మాసుపత్రి చక్రవర్తిరెడ్డి కూడా ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. గత కాంగ్రెస్ అభిమానులను కలుపుకుంటూ ముందుకు దూసుకుపోతున్నారు. మూడు పార్టీలూ ఎవ్వరు పథకాలు వారు రచిస్తూ... వెళ్తున్నారు. మొత్తంమీద నామినేషన్ల ర్యాలీలతో కేడర్‌లో జోష్ పెరిగింది.

గత ఫలితాలు ఇలా... వచ్చే ఫలితాలు?

ప్రజాశక్తి– రణస్థలం

అసెంబ్లీ ఎన్నికల వేళ ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావుకి ఈసారి టిడిపి టిక్కెట్ దక్కలేదు. పొత్తులో భాగంగా ఈ సీటు బిజెపికి దక్కింది. ఇక వైసిపి మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌కు మరోసారి అవకాశం ఇచ్చింది.

ఉత్తరాంధ్రలో టిడిపి మంచి పట్టున్న నియోజకవర్గాల్లో ఎచ్చెర్ల ఒకటి. నందమూరి తారకరామారావు టిడిపి పార్టీ పెట్టగానే ఆయన వెంట నడిచిన కావలి ప్రతిభాభారతి 1983లో ఎచ్చెర్ల బరిలో నిలిచారు. ఆ తర్వాత వరుసగా 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. ఈ క్రమంలోనే ఆమె తొలి మహిళా శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. ప్రతిభా భారతి తర్వాత ఎచ్చెర్లలో కిమిడి కళా వెంకటరావు టిడిపి తరుపున 2014లో పోటీ చేసి గెలుపొందారు. విద్యుత్‌శాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఈ సారి ఎన్నికల్లో విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి పోటీ చేస్తున్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలోని ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, గంగువారి సిగడాం మండలాలు ఉన్నాయి.

ఎచ్చెర్ల అసెంబ్లీ ఓటర్లు

ఈ నియోజకవర్గంలో 2,43,056 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,22,223 మంది, మహిళలు 1,20,819 మంది, జెండర్ ఓటర్లు 14 మంది ఉన్నారు. నియోజకవర్గంలో తూర్పు కాపు ఓటర్లే ఎక్కువగా ఉన్నారు.

2014 ఫలితాలు

నియోజకవర్గంలో పోలైన మొత్తం ఓట్లు 1,74,001. టిడిపి అభ్యర్థి కిమిడి కళా వెంకటరావుకి 85,769 (49 శాతం) ఓట్లు రాగా, 4,741 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

వైసిపి అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్ 81,028 ఓట్లు వచ్చి ఓటమి పాలయ్యారు.

2019 ఫలితాలు

నియోజకవర్గంలో పోలైన మొత్తం ఓట్లు 1,90,744 (84 శాతం)

వైసిపి అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్‌కి 1,06,672 ఓట్లు (52 శాతం) రావడంతో 18,711 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

టిడిపి అభ్యర్థి కిమిడి కళా వెంకటరావుకి 80,961 ఓట్లు (42 శాతం) రావడంతో ఓటమి పాలయ్యారు.

ఈ ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయోనని ఓటర్లు ఎదురు చూస్తున్నారు.

ఉదయం కన్నా సాయంత్రమే మిన్న

ప్రచారాల సమయం మార్చుకున్న అభ్యర్థులు

ఇచ్ఛాపురం : ఎన్నికల సమయం దగ్గర పడిన కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలు ఉదయం కంటే సాయంత్రం, రాత్రి వేళల్లో ముమ్మరంగా ప్రచారాలు చేస్తున్నారు. రోజూ రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వల్ల ఉదయం ఎనిమిది గంటలు తర్వాత గ్రామాల్లో, వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేయలేకపోతున్నారు. అభ్యర్థులు ఉదయం ప్రచారానికి ఆసక్తి చూపినా అనుకున్నంత కేడర్ రావడం లేదు. ఓటర్లు కూడా అందుబాటులో ఉండడం లేదు. దీంతో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఉదయం కన్న సాయంత్రం మిన్న అనుకోని ప్రచార షెడ్యూల్ సాయంత్రం, రాత్రి పూట విస్తృతంగా పర్యటించి ఓటర్లు కలుస్తూ మద్దతు కోరుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థిని పిరియా విజయా ప్రధాన గ్రామ పంచాయతీలపై దృష్టిసారించారు. ఆయా గ్రామాల్లో రాత్రి బస చేస్తూ రచ్చ బండ రాజకీయ ప్రచారాలు చేస్తున్నారు. పల్లెనిద్రకు గ్రామాల్లో మంచి స్పందన వస్తుంది. టిడిపి అభ్యర్థి బెందాళం అశోక్ కూడా గ్రామాలపై దృష్టిసారించి హ్యాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మరో వైసిపి నాయకులనూ కలిసి మద్దతు కోరుతున్నట్టు సమాచారం. దీంతో పాటు మండలస్థాయి నాయకత్వం గ్రామాల్లో చురుగ్గా పనిచేస్తుంది. ఎండలు దెబ్బకు అభ్యర్థులు ప్రచారాలు సమయాలు మార్చుకోవాల్సిన పరిస్థితి నెలకుంది.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

కూటమి విజయానికి సహకరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మేధావి వర్గంగా ఉన్న న్యాయవాదులు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల విజయానికి సహకారాన్ని అందించాలని టిడిపి ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ కోరారు. జిల్లా కోర్టు ఆవరణలో బార్ అషోషియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గడచిన ఐదేళ్ల పాలనలో ప్రజలకు అన్యాయం చేసిందని, ప్రశ్నించే గొంతులను నొక్కి అక్రమ పద్ధతుల్లో అణచివేతకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన అందించేందుకు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పాటు వెనుకున్న లక్ష్యాన్ని వివరించారు. కూటమి అభ్యర్థుల విజయంతోనే జిల్లా, నగర అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి మార్పునకు సహకరించాలని కోరారు. సమావేశంలో న్యాయవాదులు పార్ధ సారధి, బార్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



అభినందిస్తున్న నాగేశ్వరరావు

పారామెడికల్ ఫలితాల్లో బొల్లినేని ప్రభంజనం

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్ర వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసిన బిఎస్‌సి పారా మెడికల్ ఫలితాల్లో ఎనస్తీషియా విభాగంలో బొల్లినేని పారా మెడికల్ కళాశాల విద్యార్థి ఎస్.చటోపాధ్యాయ ప్రథమ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ నాగేశ్వరరావు ఆయనను సోమవారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాలసిస్ విభాగంలో కోరాడ తరుణ్ కుమార్ యూనివర్సిటీ స్థాయిలో తొలి ర్యాంకు సాధించాడని తెలిపారు. 61 మంది విద్యార్థులకు గాను 11 మంది డిస్టెన్షన్‌లో, 44 మంది ప్రథమ శ్రేణి, ముగ్గురు విద్యార్థులు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. విద్యార్థుల సాధన, సిబ్బంది కృషితో 95 శాతం ఫలితాలు సాధించామన్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన వారికి బిఎస్సీ, డిప్లమో పారామెడికల్, జిఎన్ఎమ్, బిపిటి కోర్సుల్లో, ఇంటర్ వారికి ఒటి అసిస్టెంట్ కోర్సులో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్‌లక్ష్మీ పద్మజ పాల్గొన్నారు.

టిడిపిలో 40 కుటుంబాలు చేరిక

ఆమదాలవలస: మండలంలోని గాజుల కొల్లివలసకు చెందిన స్థానిక నాయకుడు పోలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. సోమవారం ఉదయం రవికుమార్ స్వగృహంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి రవికుమార్ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బోక ఉమారావు, కామరెడ్డి రాము, కామరెడ్డి కృష్ణ, చీపురు అప్పలరాజు, దుప్పలపూడి ప్రభాకరరావు, గణపతిరావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో రవికుమార్

టిడిపిలో పలువురు చేరిక

పలాస: పలాస టిడిపి కార్యాలయంలో సోమవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష సమక్షంలో మందస మండలం చిన్నలోహరిబందకు చెందిన 40 మంది, బుడారసింగి పంచాయతీ మరదమేకకు చెందిన 20 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. వారికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బచ్చల దుర్యోధన, బచ్చల అప్పన్న, బచ్చల ఢిల్లేశ్వరరావు, బుడత ధర్మారావు, తాళ్ల నీలకంఠం, తిమ్మల ఢిల్లీరావు, తిమ్మల రాజేష్, నూకల అభి, బచ్చల గోవిందరావు, మలేన మోహనరావు, తామాడ లక్ష్మీనారాయణ, దున్న సింహాచలం, తాళ్ల బాలరాజు, తాళ్ల చలమయ్య తదితరులు ఉన్నారు.

మెట్టూరు నుంచి...

వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరుకు చెందిన వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వారికి గౌతు శిరీష పార్టీ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిడిపల్లి వల్లభరావు, యెరుపల్లి భీమారావు, చొక్కర లొకానాథం ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి జేజే రావు, కొండప్ప సురేఖ,భారతి, తిరుపతి,చోక్కర దనేష్ పాల్గొన్నారు.

మందస మండలం నుంచి...

మందస మండలం బేతాళ పురం పంచాయతీ లక్ష్మీపురానికి చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వీరికీ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామం అధ్యక్షుడు జుత్తు తెల్లయ్య ,తామాడ పున్నయ్య, తిమ్మల పాపారావు, చికటి మాధవరావు, చికటి కృష్ణారావు, సంగారు తులసీదాసు, చికటి ధనలక్ష్మి, భూమిక ఉన్నారు. కార్యక్రమంలో కొర్ల కన్నారావు, డొంకూరు తిరుపతిరావు, కారి ఈశ్వరరావు పాల్గొన్నారు.

'శర్వాణి'లో వార్షికోత్సవ సంబరాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శర్వాణి విద్యాలయ వార్షికోత్సవ మహోత్సవం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో ఘనంగా జరిగింది. స్కూల్ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కళా ప్రాంగణంలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు వార్షిక నివేదికను హెడ్మాస్టెస్ డా కె. రేఖ వివరించారు. అనంతరం సూరిబాబు మాట్లాడుతూ శర్వాణిలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఉన్నత విద్యతో పాటు ఏదో కళల్లో నిష్ణాతులు కావాలని, సమాజ సేవలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. దేశ ఔన్నత్యాన్ని, గౌరవాన్ని పెంపొందిచాలని ఆకాంక్షించారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంస్థ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, సంస్థ అకడమిక్ అడ్వయిజర్, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



డాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఆశీర్వదించండి

కోటబొమ్మాళి: ఓటర్లు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌లు కోరారు. మండలంలోని జీయన్నపేట, చిన్నసాన, రామేశ్వరంకురుడు, దంత, మాసాహెబ్‌పేట, తాటిపర్తి, నీలంపేట, పట్టుపురం, కిష్టుపురం పంచాయతీల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందించి పేదలను ఆదుకున్నారని అన్నారు. ప్రజలు మాకు ఒక సారి అవకాశం ఇస్తే కింజరాపు పాలనకు, మా పాలనకు తేడా ఏమిటో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న తిలక్, శ్రీనివాస్

శిరీష గెలుపునకు కృషి

ప్రజాశక్తి- పలాస

టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష గెలుపునకు కృషి చేస్తామని అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు తెలిపారు. పలాస నియోజకవర్గం పరిధి అగ్నికులక్షత్రియ ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడ్డామని, ప్రతి వ్యాపారస్తుడుకీ ఆర్థికంగా ఇబ్బంది పెట్టారని, మరి కొందరు నాయకులు, కార్యకర్తలను వేదిస్తూ అక్రమ కేసుల్లో ఇరికించి భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. శిరీషను గెలిపించుకోవాల్సిన అవశ్యకత అవసరమని అన్నారు. అందుకు ఆమె గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వసంతస్వామి, పుచ్చ ఈశ్వరరావు, సాంబమూర్తి, మోహనరావు, లోకనాథం, రెయ్యి నాగార్జున, గర్తం తులసీరావు, తిమ్మల విజయ్‌కుమార్, బత్తిని కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులను గెలిపించాలి

నందిగాం: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌లను గెలిపించాలని ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి కోరారు. మండలంలోని బెజ్జిపల్లి, కర్లపూడి పంచాయతీల్లో వైసిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిఎర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫాల్గుణరావు, జెసిఎస్ మండల కన్వీనర్ జడ్యాడ జయరాం, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు గోపాలకృష్ణ, తమిరి బలరాం, తమిరి రాజు పాల్గొన్నారు.

ఆదరించండి

పలాస: తన కుమార్తె, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీషను ఎమ్మెల్యేగా గెలిపించాలని మాజీ మంత్రి గౌతు శివాజీ కోరారు. మండలంలోని హరిపురంలో మాజీ సర్పంచ్ కె.మోహిని, వైకుంఠరావు సోమవారం టిడిపిలో చేరారు. వారికి గౌతు శివాజీ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో కొర్ల కన్నారావు, బావను దుర్యోధన, లింగరాజు, తాతారావు ఉన్నారు.

టిడిపిలో చేరిక

నందిగాం: మండలంలోని బల్లభరాయుడుపేట పంచాయతీ నుంచి బొంగు ప్రవీణ్, మల్ల ఖగేశ్, కొవ్వూరు రమణమూర్తి, డిక్కల వైకుంఠరావు, డిక్కల మల్లేష్, పేరుశెట్టి వెంకటరమణ, బి.అప్పారావు, మణిగాం తేజేశ్వరరావుతో పాటు 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. అలాగే పెంటఊరు, అనంతపురం, జమ్మిపేట తదితరు గ్రామాల నుంచీ పలువురు టిడిపిలో చేరారు. వీరికి స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో జీరు మోహనరావు, కె.ధర్మారావు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

పలాస: పలాస నియోజకవర్గం కేదారిపురం గ్రామస్తులు 38 మంది డిసిసి మాజీ డైరెక్టర్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సిర్ల రవిచంద్ర (బుజ్జి) ఆధ్వర్యాన ఆదివారం రాత్రి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో టిడిపి వీడి వైసిపిలోకి చేరారు. వీరికి వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్‌పివి గ్రూప్స్ అఫ్ చైర్మన్ టి.శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బోర బుజ్జి, అధికార ప్రతినిధి బడగల బల్లయ్య పాల్గొన్నారు.




డాన్స్‌లు చేస్తున్న విద్యార్థులు

ఘనంగా గ్లోబల్ స్కూల్ వార్షికోత్సం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని గ్లోబల్ గ్రూప్ అప్ స్కూల్స్ ఐదవ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ప్రసాదరావు హాజరై మాట్లాడుతూ విద్యార్థుల విద్యా విధానంలో నూతన ఒరవడి తీసుకొస్తూ పాత విధానానికి స్వస్తి పలికామన్నారు. కాన్సెప్ట్ ఓరియంటెడ్ విద్యావిధానాలతో అనుకూలంగా పిల్లల్లో సృజనాత్మకత క్రమశిక్షణతో ఒత్తిడి లేకుండా మార్పు తీసుకొచ్చామన్నారు. కేవలం ఒక తరగతి గదికి 20 మంది విద్యార్థులతో మాత్రమే ఐఐటి, జెఇఇ, నీట్ ఫ్యాకల్టీతో కాన్సెప్టెడ్ ఓరియంటెడ్ విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్కూల్స్ కరస్పాండెంట్, సెక్రటరీ వై.సారికా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ స్కిల్స్, లీడర్ షిప్ క్వాలిటీస్, పర్సనాలిటి డెవలప్‌మెంట్ స్కిల్స్ అందిస్తున్నామన్నారు. పాఠశాల ఆవరణ విద్యార్థిని, విద్యార్థులతో పాటలు, నృత్యాలు, నాటికలతో ఆహ్లాదకరంగా మారింది. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పోస్టర్ అందజేస్తున్న విజయ

అభివృద్ధి ఘనత వైసిపిది

ప్రజాశక్తి- కవిటి

రాష్ట్రంలో వైసిపితోనే అభివృద్ధి సాధ్యమని గత ఐదేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత వైసిపిదని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ తెలిపారు. మండలంలోని జమేదారుపుట్టుగ, కరాపాడు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎన్.బాబూరావు, యలమంచి నీలయ్య, ఎన్ని అశోక్, ఎం.లచ్చయ్య, కృష్ణ రౌలో, పూడి నీలాచలం, ఎన్.శ్రీను, పిరియా శ్రీను పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడు గెలుపే లక్ష్యం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని ఉమిలాడ పంచాయతీ ఉప సర్పంచ్ కోడ దామోదర్, మాజీ ఉప సర్పంచ్ అడ్ల అప్పారావు, పంచాయతీ యువత అధ్యక్షులు కోడ షణ్ముఖరావు, లండ అనిల్, కొడ లక్ష్మణ, బర్రి నరసింహులు, టి.రమేష్, వారాది ఆదినారాయణ, గుంటు జానకిరామ్, కోడ కార్తీక్, సూరాడ అర్జున్‌తో పాటు 50 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భావితరాలు బంగారు భవిష్యత్ బాగుపడాలంటే సైకిల్ గుర్తుపైనే ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో వారది చంటి, మూగు రామారావు పాల్గొన్నారు.

తేలుకుంచిలో అశోక్ ప్రచారం

ఇచ్ఛాపురం: మండలంలోని తేలుకుంచిలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అరచకపాలన అంతానికి ఇదే సరైన సమయమని అన్నారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, టిడిపి నాయకులు దక్కత ఢిల్లీరావు, మెరుగు సూర్యనారాయణరెడ్డి, దక్కత ఏకాంబరి, పద్మనాభం, రామారావు పాల్గొన్నారు.

వైసిపి మేనిఫెస్టో చారిత్రాత్మకం



దువ్వాడ శ్రీనివాస్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

వైసిపి అధ్యక్షులు జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చారిత్రాత్మక ఉందని ఎమ్మెల్సీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడారు. 2014లో ఆరు వందల దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి చంద్రబాబు వచ్చారని అన్నారు. అనంతరం ఆ హామీలను విస్మరించారని పేర్కొన్నారు. చంద్రబాబు ఇచ్చిన దొంగ ఆమెను హామీలు ఎవరూ నమ్మరని తెలిపారు. సాధ్యమైన హామీలతో జగన్ మేనిఫోస్టోను విడుదల చేశారని చెప్పారు. టెక్కలి నియోజకవర్గానికి రూ.4,200 కోట్లతో పోర్టు నిర్మాణం, అలాగే సంక్షేమ కార్యక్రమాలు, గ్రామ సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణం చేపట్టామని అన్నారు. ఇది అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు.




అవగాహన కల్పిస్తున్న ట్రైనీ డిఎస్‌పి రాజా

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి- నందిగాం

వచ్చే ఎన్నికల్లో ప్రశాంతంగా, స్వచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రైనీ డిఎస్‌పి సిహెచ్.రాజా సూచించారు. మండలంలోని హరిదాసుపురంలో సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి గొడవలకు ఆస్కారం లేకుండా ఓటింగ్‌లో పాల్గొవాలన్నారు. తగాదాలు, ఘర్షణకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, ఎస్ఐ అమీర్ ఆలీ, ఎంపిడిఒ శివప్రసాద్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

'ఉద్దానం హెల్పింగ్' ఆర్థికసాయం

వజ్రపుకొత్తూరు: నిరుపేద మహిళకు ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు తమవంతు ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని చిన్నమురహరిపురానికి చెందిన కీలు జయమ్మ ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేని కారణంగా ఆమె సంస్థ సభ్యులు సహాయం కోరింది. వెంటనే స్పందించిన సభ్యులు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులతో పాటు రూ.6 వేలు ఆర్థికసాయం సోమవారం అందించారు. ఉండడానికి సరైన వసతి లేకపోవడం చూసి చెల్లించిన సభ్యులు ప్రభుత్వం నుంచి ఇల్లు మంజురయ్యేలా కృషి చేస్తామని ఆమెకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు విజయ్, ఇన్‌ఛార్జి కొయ్యాల చంటి, కిరణ్, సైనీ శాంతి, కర్ణి రాజేశ్వరి పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

సోంపేట : మండలంలోని బుషికుద్దలో జెడ్‌పిటిసి తడక యశోద ఆధ్వర్యాన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలాసపురం సర్పంచ్ జోగారావుతో కలిసి ఉపాధి కూలీలతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్‌రెడ్డిని మరలా సిఎం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



'ఉపాధి' కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

మరో అవకాశం ఇస్తే అభివృద్ధి



ప్రచారం చేస్తున్న మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

వైసిపితోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అన్ని గ్రామాల్లో భవనాలు నిర్మించి సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని పశు సంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని లొత్తూరు, రెంటికోట, అలుక్లోల పంచాయతీల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో వాలంటీర్ల నియామకం, సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి ముఖ్యమంత్రి జగన్ గ్రామ స్వరాజాన్ని సాపించారన్నారు. వాలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే పింఛన్లు పంపిణీ చేశారని అన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు కావాల్సి అన్ని సౌకర్యాలు అందించారన్నారు. గత ఐదేళ్లలో లొత్తూరు, రెంటికోట, అలుకోల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులతో పాటు రహదారులు, కాలువలు ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామన్నారు. ఎమ్మెల్యే తనను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపిఉంగ ప్రవీణ, వైస్ ఎంపిపిలు తలగన శ్రీరాములు, సవర దాలమ్మ, సవర శ్రీమాన్, దువ్వాడ వామాక్షి, శాసనపురి తిరుమలరావు, జెసిఎస్ కన్వీనర్ దువ్వాడ రవి, పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, హనుమంతు వెంకటరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

మజ్జి త్రినాథ్‌బాబు



ప్రచారం చేస్తున్న త్రినాథ్‌బాబు

ప్రజాశక్తి- పలాస

రాష్ట్రంలో టిడిపి, వైసిపి పాలన ప్రజలు చూశారని, ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని పలాస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 28వ వార్డు ఉదయపురం గొల్ల వీధి, హరిజన వీధి, రాజమ్మ కాలనీ, సాయిరాం వీధి గోడగల వీధుల్లో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎంతో సేవ చేసిందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడితే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొర్ల హేమారావు చౌదరి, బద్రి సీతమ్మ యాదవ్, శ్రీరంగం సురేష్, రాపాక రుద్రయ్య యాదవ్, ఉప్పాడ రాజారావు మాస్టర్, పోలాకి అప్పారావులు పాల్గొన్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి



ప్రచారం చేస్తున్న అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఓటర్లు టిడిపికి ఓటు వేయాలని ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. మండలంలోని రామేశ్వరం, చిన్నసాన, జీయన్నపేట, చలమయ్యపేట, నారాయణపురం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపితోనే అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఒక ఛాన్స్ పేరుతో ప్రజలు ద్వారా ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత సిఎం జగన్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, అరాచకాలు, భూ కబ్జాలు, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, ఎర్రచందనం అక్రమ రవాణా, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసుల బనాయింపు, భౌతిక దాడులు తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ తెలుగు యువత మహిళా అధ్యక్షులు పూజారి శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మండల నాయకులు కింజరాపు హరివరప్రసాద్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కర్రి అప్పారావు, నంబాళ్ల రాజశేఖర్, శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, హనుమంతు అప్పలరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

పాతపట్నం : హస్తం గుర్తుకి ఓటు గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొప్పురౌతు వెంకటరావు ఓటర్లను కోరారు. మండలంలోని పాతపట్నం, గంగువాడ, తెంబూరు, పెద్ద లక్ష్మీపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫోస్టో, 9 గ్యారం టీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పాతపట్నం మాజీ సర్పంచ్ మజ్జి భుజంగరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న వెంకటరావు

వైసిపి విజయానికి కృషి



మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి పిరియా విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సర్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,5,6,11,12,13, వార్డుల గృహసారథులు, రాజీనామా చేసిన వాలంటీర్లతో సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ మళ్లీ వస్తేనే సంక్షమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పిలక సంతోష్‌రెడ్డి, పరపతి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



టిడిపి కండువా వేస్తున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

టిడిపిలోకి సారవకోట ఎంపిపి

ప్రజాశక్తి- సారవకోట

సారవకోట ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. సారవకోటకు సమీపంలో కూర్మినాయుడు సొంత మిల్లు ఆవరణలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి అధ్యక్షతన సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని టిడిపి కండువాను కప్పి సాదరంగా స్వాగతించారు. కూర్మినాయుడుతో పాటు ఆయన సోదరుడు చిన్నాల వెంకటసత్యనారాయణ, మాళువ, చిన్నకిట్టాలుపాడు, వెంకటాపురం, గుమ్మపాడు, జమచక్రం, కుమ్మరిగుంట ఎంపిటిసి కళ్యాణి, విజయకుమారి, లక్ష్మి, అప్పారావు, శైలజ, రవణమ్మ, వాండ్రాయి, గుమ్మపాడు, కూర్మనాథపురం, కొమ్ముసరియాపల్లి సర్పంచ్‌లు, చిన్నబాబు, లక్ష్మి, భానుమతి, లక్ష్మణరావు, ఎఎంసి మాజీ అధ్యక్షులు వెంకటరమణ, పలు పంచాయతీ ఉప సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో పాటు 2000 మంది వైసిపి నాయకులు, అభిమానులు టిడిపిలో చేరారు. గడిచిన అయిదేళ్లలో పోలాకి మండలానికి ఏం చేశారని ఇప్పుడు స్థానికులను ఓటు అడుగుతున్నారో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ చెప్పాలని డిమాండ్ చేశారు.



ప్రచారం నిర్వహిస్తున్న నీలోత్పల

మరోసారి గెలిపించాలి

ప్రజాశక్తి- కవిటి

నిత్యం ప్రజలతో ఉంటూ, ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే భార్య నీలోత్పల కోరారు. మండలంలోని లండారిపుట్టుగ పంచాయతీలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా తమ కుటుంబం ప్రజలతో మమేకమై ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం పూర్తిగా దిగజారిపోయిందని, అనుభవం లేని అహంకార పూరితమైన వ్యక్తి పాలనతో దోపిడీకి గురైందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చంద్రబాబు మార్గదర్శనం అవసరమని అన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎండుదొర

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యాపకులు హనుమంతు ఎండుదొరను ఏకగ్రీవంగా సోమవారం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి, కోశాధికార్లుగా తమ్మినాన మాధవరావు, నెమలిపురి అప్పారావులనూ ఎన్నుకున్నారు. అనంతరం ఎండుదొరను క్లబ్ సభ్యులు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు రోణంకి హేమాచలం, డోకి రామారావు, తెప్పల కృష్ణమూర్తి, జవహర్, డాక్టర్ కుమార్ నాయక్, జగదీష్, పెద్ద రామన్న, వెంకటరావు, బాలకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు


వావిలపల్లిపేట సమీపంలో శిలాఫలకంపై అంటించిన పేపర్లు

శిలాఫలకాలపై అంటించిన పేపర్లు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- పొందూరు

సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా మండలంలో పలుచోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలాఫలకాలపై నేతల పేర్లు, ఫోటోలు కనిపించకుండా ఎన్నికల అధికారులు పేపర్లతో వాటిని మూసివేశారు. మండలంలో వావిలపల్లి పేట, ఇల్లయ్యగారి పేట గ్రామాల్లో పలుచోట్ల శిలాఫలకాలను మూసివేయకపోవడంపై 'ఎన్నికల కోడ్ అమల్లో నిర్లక్ష్యం' అంటూ ప్రజాశక్తిలో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో ఆయా చోట్ల గల శిలాఫలకాలను పేపర్లతో మూసివేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

బ్యాంకు ఖాతాల్లో పింఛన్లు జమ

ప్రజాశక్తి- పొందూరు

పింఛనుదారులకు మే నెలకు సంబంధించిన పింఛన్లను వారి బ్యాంకు ఖాతాలకే ఒకటో తేదీన జమ చేయడం జరుగు తుందని సోమవారం ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. మండలంలో మొత్తం 11,277 మంది పింఛనుదారులు ఉండగా వీరిలో 8,219 మందికి వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేయడం జరుగు తుందన్నారు. మిగిలిన 3058 మంది దివ్యాంగులు, మంచం పట్టిన రోగులు వంటి పింఛనుదారులకు సచివాలయ సిబ్బంది ద్వారా వారి ఇంటివద్దనే అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఫిర్యాదు చేయొచ్చు

ప్రజాశక్తి- రణస్థలం

సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫిర్యాదు చేయవచ్చునని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎస్.వి.లక్మణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఐఎఎస్ సీనియర్ అధికారి, చీపురుపల్లి జనరల్ అబ్జర్వర్ తలత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి విజయనగరం జిల్లా రాజాం, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన వంటి ఎన్నికల సంబంధిత సమస్యలపై ఫిర్యాదు, సమాచారం కోరేందుకు ఆయా నియోజకవర్గాల పౌరులు, ఓటర్లుకు అందుబాటులో ఉంటారన్నారు. నియోజకవర్గాల్లో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా పోలింగ్ నిర్వహించాలనే ఉద్దేశ్యంతో పోటీ చేసే అభ్యర్థి తరపున లేదా ఏదైనా రాజకీయ పార్టీ పేరు మీద ప్రజలకు డబ్బు, మద్యం, కూపన్లు, ఇతర ఉచితాలు, బెదిరింపులు తదితర ఫిర్యాదులు మొబైల్ నంబర్ 9032338136, మెయిల్ ఐడి electionobservervzm@gmail.com చేయవచ్చునన్నారు. ఓటర్లు ఫోటోగ్రాఫ్‌లు, షార్ట్ వీడియోలు, వాయిస్ మెసేజ్‌లు, టెక్ట్స్ మెసేజ్‌లు తదితరమైన వాటితో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఫిర్యాదుదారులు తాము లేవనెత్తిన సమస్యలపై ప్రత్యుత్తరాలు ఇవ్వడానికి వారి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా వివరాలను ఇవ్వాలన్నారు.

నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు, ప్రతినిధులతో మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామని ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. వి. లక్ష్మణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు, నాయకులు, సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

నిర్లక్ష్య ఫలితం... నీరందని వైనం

- ఎండుతున్న జలాశయ ఆయకట్టు భూములు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు సరుబుజ్జిలి, బూర్జ మండల రైతుల సాగునీటి కష్టాలు తీర్చడానికి వెన్నెలవలస, బొమ్మిక రిజర్వాయర్లు మంజూరు చేసారు. మెట్ట భూములకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన జలాశయాలు నాలుగున్నర ఏళ్లుగా అభివృద్ధికి నిధులు మంజూరు కాకపోవడంతో రైతులకు సాగునీరందని పరిస్థితి నెలకొంది. ఈ రెండు జలాశయాల కింద ఉన్న భూముల్లో సాగుచేస్తున్న వరి పంట ఎండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలాశయాల్లో నీరు ఉన్నప్పటికీ తూముల ద్వారా పిల్ల కాలువలకు నీరు రాకపోవడంతో రైతులు ప్రతి ఏటా పంట పొలాలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. బూర్జ మండల పరిధిలోని బొమ్మిక జలాశయం ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉంది. అలానే సరుబుజ్జిలి మండలం వెన్నెల వలస జలాశయంతో దీని పరిధిలోని గ్రామాల రైతులకు ఎటువంటి ప్రయోజనాలు దక్కడం లేదు.

నిరుపయోగంగా వెన్నెలవలస జలాశయం

సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గిరిజన గ్రామం ఎగువ భాగంలో నిర్మించిన జలాశయం రైతులకు నిరాశనే మిగులుస్తోంది. ఐరోపా ఆర్థికసాయంతో 1987 ఆగస్టు 24న అప్పటి రాష్ట్రమంత్రి కెఇ కృష్ణమూర్తి ఈ జలాశయ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఏడు కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో కురిసిన వర్షపు నీటిని


పిచ్చిమొక్కలతో నిండిన బొమ్మిక రిజర్వాయర్


వెన్నెలవలస రిజర్వాయర్

జలశయానికి మళ్ళించి సరుబుజ్జిలి మండలంలోని 12 గ్రామాలకు సాగునీరు అందించాలని అప్పటి ప్రభుత్వ ఉద్దేశం. వెన్నెలవలస శ్రీరామవలస మధ్య రెండు కొండల నడుమ నాలుగు వందల మీటర్ల గట్టు నిర్మించారు. జలాశయానికి ఇరువైపులా కుడి, ఎడమ కాలువలు నిర్మించి తూముల ఏర్పాటు చేసి 12 గ్రామాలకు చెందిన సుమారు 350 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగింది. ప్రస్తుతం. జలాశయం గట్టు ముళ్లపొదలతో నిండిపోగా, పిల్ల కాలువ తూములు అధ్వాన స్థితికి చేరుకొని దిగువ భూములకు సాగునీరు అందడం లేదు. జలాశయం కింద భూముల్లో ఉన్న వరి పైరు ఎండి పోతున్నాయని వెన్నెలవలస, శ్రీరామువలస, మత్రిపాడు, బురిడివలస, చిగురు వలస, మూలసవలాపురం, సింధువాడ, సలంత్రి గ్రామాలకు చెందిన 255 మంది రైతులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.


వృథాగా పోతున్న సాగునీరు

చుక్క నీరు ఇవ్వని బొమ్మిక

బూర్జ మండలం బొమ్మిక గిరిజన గ్రామం ఎగువ భాగంలో గజిలి గడ్డపై బొమ్మిక జలాశయం ఉంది. జలాశయం ద్వారా ఎనిమిది వందల ఎకరాల్లో 565 మంది రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు రూ.130 లక్షల అంచనాతో 1988లో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. 10 నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో కురిసే వర్షపునీటిని జలాశయంలోకి మళ్లించి కొండపేట, మదనాపురం, పెద్ద పేట, జగన్నాథపురం, అప్పలపేట తదితర గ్రామాల్లోని పొలాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో అప్పట్లో ఈ రిజర్వాయర్ నిర్మించారు. జలాశయం మట్టికట్ట పొడవు 340 మీటర్ల వెడల్పు. 300 మీటర్ల పొల్లు కట్ట, పొడవు 34 మీటర్ల పరిధితో నిర్మించారు. జలాశయానికి అమర్చిన రెండు మధుములు నాణ్యత దెబ్బ తినడంతో లీకులతో నీరు వృథాగా బయటకు పోతుంది. రిజర్వాయర్ పరిధిలో పంట పొలాలకు చుక్కనీరు అందని పరిస్థితి నెలకొంది. పాలకొండ నుంచి సరు బుజ్జిలి వచ్చే. దారి ఎడమవైపు ఉన్న రెండు జలాశయాలు పర్యాట కులు చూడడానికి తప్ప నాలుగున్నర ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో జలాశయాలు ఉపయోగపడితే ఒట్టు అంటూ రైతులు వాపోతున్నారు.

వెన్నెలవలస జలాశయ అధ్వాన స్థితిపై నీటిపారుదల శాఖ. జెఇ పి.రవి కుమార్ వద్ద ప్రస్తావించగా స్పీకర్ తమ్మినేని సీతారాం మరమ్మతులకు అంచనా వేయమన్నారని, రూ.15 లక్షలతో నివేదికలు రూపొందించి పంపించడం జరిగిందని తెలిపారు.


పాడైన తూములు

కూటమి అభ్యర్థుల రోడ్‌షో

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యాన సోమవారం నగరంలో టిడిపి రోడ్ షో నిర్వహించారు. టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్ ఆధ్వర్యాన పాతబస్టాండ్ నుంచి మొదలైన రోడ్ షోలో ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతిలు హాజరై మాట్లాడారు. పాతబస్టాండ్, కళింగ రోడ్డు, ఏడు రోడ్ల జంక్షన్, గుజరాతీపేట, మీదుగా రెల్లి వీధి, 9వ డివిజన్ పరిధిలోని ఇల్లిసిపురం, భద్రమ్మ కోవెల, 11 డివిజన్‌లోని గారవీధి జంక్షన్‌లో రోడ్ షో కొనసాగింది. వివిధ కూడళ్లలో ప్రజలనుద్దేశించి వారు మాట్లాడారు. రాష్ట్రంలో అయిదేళ్లుగా సాగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని, అదోగతి పాలైన రాష్ట్రాన్ని తిరిగి పునర్మించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. చంద్రబాబును సిఎం చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగు తుందన్నారు.


ప్రచారం చేస్తున్న రామ్మోహన్ నాయుడు, గొండు శంకర్

జనసేన నియోజకవర్గ కన్వీనర్ కోరాడ సర్వేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమా మహేశ్వరరావు, టిడిపి డివిజన్ ఇన్‌ఛార్జిలు కవ్వాడి సుశీల, గండేపల్లి కోటేశ్వరరావు, కోటేశ్వరరావు, బుర్రి మధు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగు


ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి అన్నాజీరావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

కాంగ్రెస్ పార్టీతోనే పేదల జీవితాల్లో వెలుగులు విరజిల్లుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సనపల అన్నాజీరావు అన్నారు. సోమవారం మండలంలోని నిమ్మ తొర్లాడ, పాతూరు గ్రామాల్లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్, ప్రతి ఇంటికి ప్రగతి అన్న నినాదంతో ముందుకు వెళ్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి పనులు, సంక్షేమంపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసమర్థ పాలకులను తరిమికొట్టి సమర్థవంతమైన నాయకుడిని, సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. నిత్యావసర సరుకుల ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులో ధరలను ఉంచే ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు నారాయణరావు, వాసుదేవరావు, సందీప్, అప్పారావు, లఖినేని సునీల్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని నిలబెట్టాలి

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గెలిచి రాష్ట్రాన్ని నిలబెట్టాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దపాలెం, పాలవలస, రావివలస, పెద్ద వెంకటాపురం, వీరమల్లిపేట, సింధువాడ, పెద్ద సవలాపురం, మూల సవలాపురం, తురకపేట, కొంద్రగూడెం, కొత్తకోట గ్రామాల్లో టిడిపి శంఖారావం కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో రవికుమార్ మాట్లాడుతూ వైసిపి చేతకాని పాలనతో రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులన్నీ తాకట్టు పెట్టి పరిపాలన సాగిస్తాడు తప్ప రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి, ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కుతాడని ప్రజలకు వివరించారు. విజ్ఞులైన ఓటర్లు రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో వైసిపిని తరిమికొట్టి ప్రజా ప్రభుత్వమైన టిడిపిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పేడాడ సూరపు నాయుడు, అంబల్ల రాంబాబు, కిల్లి సిద్ధార్థ, పల్లి సురేష్, తల్లాడ సురేంద్ర, సురవరపు జగదీష్, తాడేల రాజారావు, గురువు తిరుమలరావు, లావేటి పూర్ణారావు, మీసాల రామారావు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న రవికుమార్